క్లుప్తంగా

నేడు లావణ్య ప్రచారం

మంగళగిరి: వైఎస్సార్ సీపీ మంగళగిరి శాసన సభ అభ్యర్థి మురుగుడు లావణ్య ఆదివారం ఉదయం 7 గంటలకు పట్టణంలోని మూడవ వార్డు శివాలయం వెనుక బజార్ నుంచి ప్రచారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఆర్కే కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. సాయంత్రం 4 గంటలకు దుగ్గిరాల మండలంలోని పెదపాలెం, చినపాలెం, శృంగారపురం గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తారని స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



తాడికొండ: మేడికొండూరు మండలం తురకపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్సార్ సీపీలోకి పలువురు ముస్లిం నాయకులు భారీగా చేరారు. గ్రామానికి చెందిన జాన్ సైదా, ఇబ్రహీం, ఖాజా పలువురు ముస్లింలకు వైఎస్సార్ సీపీ తాడికొండ అభ్యర్థి మేకతోటి సుచరిత కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తాడికొండ మండలం నిడుముక్కల గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు అరవింద్ జోసెఫ్, సీతారామయ్య మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే సుచరిత వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

వైభవంగా విఘ్నేశ్వర ఆలయ వార్షికోత్సవం



ఫిరంగిపురం: అల్లంవారిపాలెం గ్రామంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయ 8వ ప్రతిష్ట వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఆంజనేయశర్మ, పూర్ణచంద్రశాస్త్రి, పురుషోత్తమ శాస్త్రి స్వామివారికి పంచామృతాలు, చందనంతో అభిషేకాలు నిర్వహించారు. గరికతో అష్టోత్తర, సహస్రనామ పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామిని నూతన వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ఆలయ ముఖ మండపంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాధారణ చేసి గణపతి, రుద్ర, లక్ష్మీ హోమాలను వేదపండితులు అనిల్‌శాస్త్రి నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నదానం చేశారు. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు పర్యవేక్షించారు.

జగనన్నకు అండగా నిలుస్తాం



ఫిరంగిపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలుస్తామంటూ వలంటీర్లు శనివారం రాజీనామాలు చేశారు. మండలంలోని తక్కెళ్లపాడు సచివాలయం పరిధిలోని గరుడాచలపాలెం, శిరంగిపాలెం గ్రామాలకు చెందిన వలంటీర్లు ముగ్గురు రాజీనామా చేశారు. తమ రాజీనామాలను పంచాయతీ కార్యదర్శి వెంకట్రావుకు అందజేశారు. రాజీనామాలు చేసినవారిలో ఎస్. కవిత, కె. భవ్య కుమార్, నరేంద్ర ఉన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్



తెనాలిఅర్బన్: పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశానికి శనివారం నిర్వహించిన పాలిసెట్–2024 పరీక్ష తెనాలిలో ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని మున్సిపల్ బాయ్స్ హైస్కూల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జూనియర్ కాలేజీ, మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్‌లో పరీక్షలు జరిగాయని అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరిగింది. సుమారు 750 మంది పరీక్షకు హాజరైనట్లు అధికారులు చెప్పారు.

మే 2 నుంచి బైబిల్ స్కూల్ తరగతులు

తెనాలిఅర్బన్: టీవోజీ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మే 2, 3, 4 తేదీల్లో వెకేషన్ బైబిల్ స్కూల్ ఉచిత తరగతులను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు అత్తోట హేమలత, అత్తోట ప్రభాకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 12.30 గంటల వరకు తరగతులు జరుగుతాయని చెప్పారు. బైబిల్‌కు సంబంధించిన పాటలు, స్కిట్‌లు, గేమ్స్, తదితర వాటిపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మారీసుపేట రెండు గేట్ల మధ్యలోని దయమణి జోసఫ్ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో తరగతులు జరగనున్నట్లు వివరించారు. చిన్నారులు, యువకులు పాల్గొనాలని కోరారు.

బ్రహ్మరథం పట్టిన మహిళలు..

- రత్నాల చెరువు, తాడేపల్లిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి లావణ్య ఎన్నికల ప్రచారం
- హారతులు పట్టి, ఘన స్వాగతం పలికిన మహిళలు



లావణ్యకు హారతులు పట్టిన మహిళలు



అభివాదం చేస్తున్న మురుగుడు లావణ్య

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి కొత్తూరు వైఎస్సార్ సెంటర్ ఆంజనేయస్వామి దేవస్థానం నుంచి శనివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య గెలుపును కాంక్షిస్తూ.. వైఎస్సార్‌సీపీ ఎంటీఎంసీ అధ్యక్షుడు దొంతిరెడ్డి వేమారెడ్డి, పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, జేసీఎస్ గుంటూరు జిల్లా కో–ఆర్డినేటర్ ఈదులమూడి డేవిడ్‌రాజు, పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, స్థానిక నాయకులు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం నుంచి కొత్తూరు వైఎస్సార్ సెంటర్ మీదుగా పశువుల హాస్పిటల్, కత్తులపేట, అంజిరెడ్డి కాలనీ, ప్యారీ కంపెనీ, క్రిస్టియన్ పేట వరకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల.. గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్యకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. లావణ్య రోడ్‌షోలో మహిళలు నృత్యాలు నిర్వహించారు. హారతులు ఇచ్చి, దిష్టి తీశారు. అంజిరెడ్డి కాలనీలో మహిళలు తమ సమస్యలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళం రాజశేఖరరెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, మాజీ కౌన్సిలర్లు గోరె రూపలక్ష్మి, మేక పావని, వేముల లక్ష్మీ రోజా, దర్శి విజయశ్రీ, చిట్టిమళ్ళ స్నేహ సంధ్య, మాచర్ల అబ్బు, ఎండి గోరేబాబు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు (పండు), వీరభద్రస్వామి దేవస్థానం చైర్మన్ చిన్నబోతుల దుర్గారావు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్, బాలసాని అనిల్, బత్తుల దాసు, మహిళా అధ్యక్షురాలు అప్పికట్ల సంపూర్ణ పార్వతి, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ మధు, జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి భూపతి కిషోర్ నాయుడు, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కుంచాల శ్రీను, తాడేపల్లి పట్టణ యువజన అధ్యక్షుడు తుమ్మపూడి మహేష్, ఎస్టీ సెల్ కార్యదర్శి మానిపాటి సునీల్, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు కుర్రపాటి రమేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

లావణ్య గెలుపు..మంగళగిరి అభివృద్ధికి మలుపు

మంగళగిరి: సీఎం జగనన్నతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి మురుగుడు లావణ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలో రత్నాలచెరువులో స్థానిక వార్డు నాయకురాలు మల్లవరపు సుధారాణి ఆధ్వర్యంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల లావణ్యతో పాటు ఇంటింటికి తిరిగి ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యను, ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బీసీ మహిళ లావణ్య గెలుపు మంగళగిరి అభివృద్ధి మలుపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ కన్వీనర్ ఆకురాతి రాజేష్ పాల్గొన్నారు.

మేనిఫెస్టో అమలు చేసే సత్తా వైఎస్సార్ సీపీకే ఉంది..

అనంతరం మురుగుడు లావణ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళగిరిలో స్థానికంగా నివసించే తనకు అందరి మద్దతు కావాలని కోరారు. ఒక బీసీ అభ్యర్థి అయిన తను ప్రజల కష్టాలు తెలుసుకుని, పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఎక్కడో నివాసముండే వారికి ఓటు వేస్తే..మళ్లీ ఎన్నికల సమయం అనంతరం వారు కనిపించరని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే.. మంగళగిరి గడ్డపై వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేయాలని లావణ్య పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ప్రారంభించిన పోర్టులు, ఫిషింగ్ హార్బర్లను పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో నిఘా పెంపు..

- పర్యవేక్షణాధికారి స్టయార్థ్ అనిరుద్ పంకజ్
- పోలింగ్ కేంద్రాలు, పోలీస్ చెక్‌పోస్టు పరిశీలన



తాడికొండ అడ్డరోడ్డు చెక్‌పోస్టు వద్ద సిబ్బందికి సూచనలిస్తున్న స్టయార్థ్ అనిరుద్

తాడికొండ: తాడికొండ మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శనివారం ఎన్నికల పర్యవేక్షణాధికారి స్టయార్థ్ అనిరుద్ పంకజ్ పరిశీలించారు. లాం, తాడికొండ, పలు గ్రామాల్లోని సమస్యాత్మక కేంద్రాలు, తాడికొండ అడ్డరోడ్డులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును సందర్శించిన ఆయన ప్రశాంత ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. డబ్బు, మద్యం అక్రమ తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రౌడీ షీటర్లు వివాదాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట తాడికొండ సీఐ సీహెచ్ ప్రభాకర్, ఎస్ఐ వెంకటయ్య పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి వైఎస్సార్ సీపీని గెలిపించాలి



మాట్లాడుతున్న సజ్జల లక్ష్మి

ఎన్నికల ప్రచారంలో సజ్జల లక్ష్మి

మంగళగిరి:రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేందుకు వైఎస్సార్ సీపీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సతీమణి సజ్జల లక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం రాత్రి మంగళగిరి పట్టణంలోని ఆటో నగర్ డాక్టర్ వైఎస్సార్ జగనన్న కాలనీ (టిడ్కో)నివాసాల వద్ద వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మాజీ ఆప్కో చైర్మన్ చిల్లపల్లి మోహనరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సజ్జల లక్ష్మి మాట్లాడుతూ టిడ్కో ఇళ్లను అమ్ముకున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రూపాయి అవినీతి లేకుండా 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలంతా ఆలోచించి రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పచ్చల రత్నకుమారి, నాయకులు సంకె సునీత, మల్లవరపు సుధారాణి, పచ్చల శ్యాంబాబు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి, ఆరంజ్ రంజి తదితరులు పాల్గొన్నారు.

తాడికొండలో హోం ఓటింగ్‌కు 440మంది దరఖాస్తు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.గంగరాజు



మాట్లాడుతున్న తాడికొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.గంగరాజు

తాడికొండ: నడవలేని దీర్ఘకాలిక రోగులు, వృద్ధులకు ప్రభుత్వం తొలిసారి అవకాశం కల్పించిన హోం ఓటింగ్ కార్యక్రమం విజయవంతం చేయాలని పీవోలు, ఏపీవోలకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.గంగరాజు సూచించారు. శనివారం తాడికొండ ఎంపీడీవో కార్యాలయంలోని తన ఆఫీసులో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మే 3, 4 తేదీల్లో హోం ఓటింగ్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలో మొత్తం 440 మంది ఓటర్లు ఇంటి వద్దనే ఓట్లు వేసేందుకు దరఖాస్తు చేసుకోగా.. సిబ్బంది పది బృందాలుగా అభ్యర్థుల ఇళ్లకు వెళ్లి ఓటింగ్ చేయిస్తారని చెప్పారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు అంశాలను వివరించారు. సిబ్బంది ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్నికల సిబ్బంది, తహసీల్దార్లు, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

తప్పని పరిస్థితుల్లో దుఃఖంతో పార్టీని వీడాల్సి వచ్చింది

డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యలు

తాడికొండ: తప్పని పరిస్థితుల్లో తాను దుఃఖంతో పార్టీని వీడాల్సి వచ్చిందని మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. టీడీపీలో చేరిన అనంతరం శనివారం తుళ్ళూరు మండలం వెంకటపాలెం టీటీడీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, విలేఖరుల సమావేశం నిర్వహించారు. 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో జరుగుతున్న మంచి సంక్షేమ కార్యక్రమాలు చూసి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి నడావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. దురాశ దుఃఖానికి చేటు అన్నట్లు దుఃఖానికి గురై ఒత్తిడి తట్టుకోలేక తాను రాజీనామా చేశానన్నారు.

విద్యుత్ సిబ్బంది ఫోన్ నంబర్ల మార్పు

తాడేపల్లిరూరల్ : దుగ్గిరాల మండల పరిధిలోని విద్యుత్ ఉద్యోగుల ఫోన్ నంబర్లు మారినట్లు ఆ శాఖ ఏఈ ఎస్.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతమున్న బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ నుంచి జియో నెట్‌వర్క్‌కు మార్చిన సందర్భంగా ఈ ఫోన్ నంబర్లు మారినట్లు పేర్కొన్నారు. జేఈ ఎస్.సత్యనారాయణ (దుగ్గిరాల) 62817 01046, ఎల్–1 ఎం.మునయ్య (దుగ్గిరాల) 62817 01047, ఎల్ –1 జె.వెంకట సుబ్బారావు (పెదపాలెం) 62817 01052, లైన్‌మెనట్లు ఎండి సాధిక్ (దుగ్గిరాల) 62817 01053, కె.రాజశేఖరరావు (దుగ్గిరాల) 62817 01055, టి.సాంబశివరావు (రేవేంద్రపాడు) 62817 01057, ఎం.సుబ్బారావు (శృంగారపురం)62817 01058, జి.వీర్లబాబు (పెదకొండూరు) 62817 01063, ఎం.రమేష్‌బాబు (దుగ్గిరాల ఎస్ఎస్) 62817 01064, జె.శ్రీకాంత్ (దుగ్గిరాల ఎస్ఎస్) 62817 01073, ఎ.మహేష్‌బాబు (దుగ్గిరాల ఎస్ఎస్) 62817 01077, ఎం.శ్రీనివాసరావు (దుగ్గిరాల ఎస్ఎస్) 62817 01085, బి. శ్రీనివాస నాయక్ (ఈమని) 62817 01087, అసిస్టెంట్ లైన్‌మెన్‌లు బి.సైదులు (కంతంరాజు కొండూరు) 62817 01090, కె.నరేష్‌బాబు (చింతలపూడి) 62817 01098, సయ్యద్ నజీర్ (తుమ్మపూడి) 62817 01128. మండల పరిధిలోని ప్రజలు గమనించి, సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

పల్లెటూళ్లు.. అభివృద్ధి జాడలు



కంతేరు గ్రామ సచివాలయ భవనం



పొన్నెకల్లు రైతు భరోసా కేంద్రం

- భవనాలతో నూతన హంగులు
- దరికి చేరిన సేవలతో తగ్గి వ్యయ ప్రయాసలు
- మండలం నుంచి గ్రామానికి పాలనా విధానం
- గ్రామ స్వరాజ్యం కలను సాకారం చేసిన సీఎం జగన్

తాడికొండ: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం, సీఎం వైఎస్ జగన్ పాలనలో తాడికొండ మండలం రూపురేఖలు మారాయి. అభివృద్ధి పరుగులు పెట్టింది. పల్లెటూళ్లను పట్టుగొమ్మలన్న మాటను నిజం చేస్తూ.. గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేశారు. ప్రతి గ్రామంలో సచివాలయం, వలంటీర్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇంటి ముందుకే సేవలందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా నియోజకవర్గంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు నిర్మాణాలకు గాను రూ.7.17 కోట్లు వెచ్చించారు.

తాడికొండ మండలంలో ఇలా..

- తాడికొండ మండలంలో 15 గ్రామ పంచాయతీలకు 13 సచివాలయా భవనాలను ఒక్కోటి రూ.40 లక్షలతో నిర్మించారు. లాం–1, నిడుముక్కల–1, మోతడక–1, కంతేరు–1, పొన్నెకల్లు –1, లచ్చన్నగుడిపూడి–1, పాములపాడు–1, రావెల–1, దామరపల్లి–1, బండారుపల్లి –1. తాడికొండలో –3 సచివాలయాలను నిర్మించారు. ఇందుకు రూ. 5.20 కోట్లు వెచ్చించారు.
- ఒక్కోటి రూ. 21.8 లక్షల వ్యయంతో తాడికొండ–3, లచ్చన్నగుడిపూడి–1, పాములపాడు–1, పొన్నెకల్లు–1, దామరపల్లి –1 కలిపి మొత్తం 7 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి రూ.1.52 కోట్లు వెచ్చించారు.
- హెల్త్ సెంటర్‌లను కంతేరు–1, తాడికొండ–2, మోతడక–1, లచ్చన్న గుడిపూడి– 1, దామరపల్లి–1 మొత్తం ఆరు నిర్మించారు. రూ.45 లక్షలు వెచ్చించారు.

గత పరిస్థితి ఇదీ..

స్వతంత్ర్య భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి తీసుకోలేని నిర్ణయాలతో గ్రామ సచివాలయ వ్యవస్థకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. గతంలో ప్రభుత్వ కార్యాలయాలు అంటే.. విరిగిన కుర్చీలు, పాడుబడిన బల్లలే దర్శనమిచ్చేవి. కానీ, ఆ పరిస్థితిని సీఎం వైఎస్ జగన్ పూర్తిగా మార్చేశారు. సచివాలయాలతో పాటు రైతు భరోసా కేంద్రాల్లో అందిస్తున్న సేవలు రైతుల ప్రశంసలు అందుకుంటున్నాయి. రైతుకు గిట్టుబాటు ధర కల్పించి, వ్యవసాయ ఉత్పత్తులను ఆర్బీకేల్లో కొనుగోలు చేస్తుండటంతో.. దళారీ వ్యవస్థకు చెక్ పెట్టినట్టైంది. గతంలో మండలంలో అరకొర వసతులతో ఉండే పీహెచ్‌సీ కేంద్రానికి పేదలు వైద్య సేవలకు పరుగులు పెట్టేవారు. కానీ, నేడు ప్రతి గ్రామంలో వెల్‌నెస్ హెల్త్ సెంటర్లు అందుబాటులోకి వచ్చాయి. నిత్యం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. దీనికి తోడు ప్రతి నెలా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా ఇంటి వద్దకే వైద్యులు వెళ్లి వైద్య సేవలందించి, మందులు అందిస్తున్నారు. దీంతో పేదలకు వైద్య భరోసా కల్పించారనడంలో సందేహం లేదు.

ఆదినారాయణకు గౌరవ డాక్టరేట్



డాక్టరేట్ అందుకున్న ఆదినారాయణ

తెనాలి: పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థల పౌరాణిక నటుడు ఆరాధ్యుల ఆదినారాయణకు జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడులోని ఊటీలో శనివారం జరిగిన స్నాతకోత్సవంలో ఈ గౌరవాన్ని ఆయనకు అందజేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.గోపికన్నన్ అధ్యక్షతన జరిగిన వేడుకలో ముఖ్య అతిథిగా గ్లోబల్ అక్రిడిటేషన్ కౌన్సిల్, జర్మనీ సభ్యుడు డాక్టర్ జార్జి ఫ్రూయిండ్ పీటర్ పాల్గొన్నారు. మీడియా డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ రాబిన్ రామయ్య హెని, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. 'గానకోకిల' ఏవీ సుబ్బారావు తనయుల్లో ఒకరైన ఆదినారాయణ తండ్రి, సోదరుల బాటలోనే రంగస్థలానికి అంకితమయ్యారు.

వైఎస్సార్ సీపీ హయాంలోనే ముస్లింలకు పెద్ద పీట



వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను ఆవిష్కరిస్తున్న మేకతోటి సుచరిత, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్

మేడికొండూరు: వైఎస్సార్ సీపీ హయాంలోనే ముస్లింలకు తగిన ప్రాధాన్యం ఇచ్చినట్లు ఆ పార్టీ గుంటూరు లోక్ సభ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని పేరేచర్ల రవీంద్ర హోటల్ ప్రాంగణంలో వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ మైనార్టీల హబ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ హబీబుల్లా అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఖాదర్‌బాషా మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముస్లిం మైనార్టీలకు పెద్ద పీట వేసిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు ముస్లిం మైనార్టీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మైనార్టీలకు అందించిన సహకారాన్ని.. నేటి వరకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా పలు రకాల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు తెలిపి పార్టీని గెలిపించాలని కోరారు.

రిజర్వేషన్లు అమలు చేసే దమ్ము ఉందా!

కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ ముస్లింల రిజర్వేషన్ అమలు చేస్తామనే దమ్ము, ధైర్యం ఎన్డీఏ కూటమి నాయకులకు ఉందా అని సవాల్ విసిరారు. ముస్లిం పక్షాన వివక్ష చూపే స్వార్థపరులైన నాయకులు ఎన్డీఏ కూటమిలో ఉన్నారన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులకు సరైన గుణపాఠం ముస్లిం మైనార్టీలు చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ తాడికొండ అసెంబ్లీ అభ్యర్థి మేకతోటి సుచరిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముస్లింలకు ఉత్తమ పథకాలు అందించిన నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన పాలనలో ముస్లింలు ఉన్నత స్థానాలకు ఎదిగారని పేర్కొన్నారు. వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయబావుట ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కృష్ణా, గుంటూరు జిల్లాల కో ఆర్డినేటర్ ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడారు. ముస్లిం మైనార్టీ సెల్ మేడికొండూరు మండల అధ్యక్షుడిగా నూతనంగా షేక్ గండికోట రసూల్, ఫిరంగిపురం మండల అధ్యక్షుడిగా మస్తాన్‌వలిని నియమించారు. ఫిరంగిపురం ఎంపీపీ షేక్ నర్గీస్, మేడికొండూరు జెడ్పీటీసీ కందుల సిద్ధయ్య, పార్టీ నాయకులు మస్తాన్‌వలి, పేరేచర్ల సొసైటీ చైర్మన్ గాలిబ్, దర్గా అబ్దుల్లా, షేక్ సుభాని, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బాజీ, చంటి బాజీ, షేక్ రబ్బాని, అబ్బాస్, రన్ హుస్సేన్ పాల్గొన్నారు.



హాజరైన ముస్లిం మైనార్టీ మహిళలు

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఆయుధం



2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కమిషనర్ శేషన్న

తెనాలిఅర్బన్: ఓటు అనే వజ్రాయుధాన్ని సక్రమంగా ఉపయోగించడం ద్వారా మంచి పాలకులను ఎన్నుకోవచ్చని తెనాలి మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా తెనాలి పట్టణంలోని రజక ఐలమ్మ పార్కు వద్ద శనివారం ఉదయం ఏర్పాటు చేసిన 2కె రన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఓటు హక్కు కల్పించిందని చెప్పారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రతి రోజు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనూష మాట్లాడుతూ ఓటింగ్ శాతాన్ని పెంచే దిశగా ప్రజలకు అనేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. రజక ఐలమ్మ పార్కు నుంచి ప్రారంభమైన 2కె రన్ గాంధీచౌక్, బోసురోడ్డుల మీదుగా చినరావూరులోని పార్కు వరకు కొనసాగింది. అనంతరం అక్కడ ఓటు వేస్తామనే ప్రతిజ్ఞను అందరూ చేశారు. కార్యక్రమంలో పలువురు సీఐలు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, విద్యాశాఖలకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది, కాలేజ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి నుంచి గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరం

గుదిబండివారిపాలెం(కొల్లిపర): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయ సంస్థ సంచాలకులు, గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు ఈ నెల 29 నుంచి జూన్ 7వ తేదీ వరకు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంప్)లు నిర్వహిస్తున్నట్లు కొల్లిపర శాఖ గ్రంథాలయాధికారి బి.సుబ్బారావు తెలిపారు.